మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు తరలిన గులాబీ దండు

కోదాడ రూరల్ : కేటీఆర్ రోడ్ షోలో పాల్గొన్న నాయకులు

మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీపీ జ్యోతీమధుబాబు

చిలుకూరు, నవంబర్ 22 : కోదాడలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌దే గెలుపని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండా సైదయ్య అన్నారు. కోదాడలో కేటీఆర్ రోడ్‌షోకు మండల వ్యాప్తంగా నాయకులు బుధవారం పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడలో మల్లన్న ప్రభంజాన్ని చూసి నాయకులు అవాకులు, చవాకులు పేలుతున్నారన్నారు. మల్లన్న గెలుపుతో విపక్ష నాయకులు నోర్లు మూయించాలని ఓటర్లను కోరారు.

కోదాడ రూరల్ : కోదాడ పట్టణంలో మంత్రి కేటీఆర్ బుధవారం నిర్వహించిన రోడ్‌షోకు మండల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు శంకర్‌శెట్టి కోటేశ్వరావు, దొంగల లక్ష్మినారాయణ, పొట్ట కిరణ్, ఎస్‌కె నబీ, కార్యకర్తలు ఉన్నారు.

మునగాల : కోదాడ పట్టణంలో బుధవారం నిర్వహించిన మంత్రి కేటీఆర్ రోడ్ షోకు మండల వ్యాప్తంగా కార్యకర్తలు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తొగరు రమేశ్, రైతుబంధు మండలాధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి, సహకార సంఘం చైర్మన్ కంది బండ సత్యనారాయణ, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఉడుం కృష్ణ పాల్గొన్నారు.

నడిగూడెం : కోదాడలో బుధవారం నిర్వహించిన మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు, పార్టీ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, బడేటి చంద్రయ్య, దేవబత్తిని సురేశ్‌ప్రసాద్, పాలడుగు ప్రసాద్, కాసాని వెంకటేశ్వర్లు, బోనగిరి ఉపేందర్, దున్నా సుధాకర్, బొల్లం శ్రీను, మేకల గంగరాజు, ఖలీల్‌అహ్మద్, ధనయ్య, రఫీ పాల్గొన్నారు.

చిలుకూరు : నారాయణపురం నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంత్రి కేటీఆర్‌కు బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

న్యాయవాదులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ టౌన్, నవంబర్ 22 : కోదాడ నియోజకవర్గంలో న్యాయవాదుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ అర్హత ప్రకారం రావాల్సిన కోర్టుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. న్యాయవాదుల్లో పేదవాళ్లకి ఇండ్ల స్థలాలు ఇప్పించడంతో పాటు వారికి గృహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణానికి సాయం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, ఎన్నికల పరిశీలకుడు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జునరావు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కోదాడ డీఎస్పీ ప్రకాశ్ జాదవ్

బీఆర్ఎస్‌కే సంపూర్ణ మద్దతు ప్రకటించాలి

19వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు ఇర్ల రోజారమణి

నడిగూడెంలో ప్రచారం చేస్తున్న మైనార్టీ నాయకులు

● నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణుల ప్రచారం

కోదాడ టౌన్, నవంబర్ 22 : అన్ని విధాలుగా ఆదుకుంటున్న బీఆర్ఎస్‌కే ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు ఇర్ల రోజారమణి అన్నారు. పట్టణంలోని 19వ వారులో బుధవారం ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు కలిసి వివరించాలని కార్యకర్తలను కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నడిగూడెం, నవంబర్ 22 : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మైనార్టీ జిల్లా నాయకుడు ఖలీల్ అహ్మద్ కోరారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలను అభివృద్ధి పథంలో నడిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మైనార్టీల సంక్షేమానికి తొమ్మిదేళ్ల కాలంలో రూ.12వేల కోట్లు ఖర్చు చేశారని కొనియాడారు. ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ గెలుపునకు మైనార్టీలు సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో జలీల్, రఫీ, గౌస్, బుడే, దస్తగిరి, ఖాసీం, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, బోనగిరి ఉపేందర్, సుధాకర్, బొల్లం శ్రీనివాస్, సతీశ్ పాల్గొన్నారు .

బీఆర్ఎస్ జెండానే వృత్తిదారులకు అండ

● రజక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లుట్ల వీరయ్య

గరిడేపల్లి, నవంబర్ 22 : బీఆర్ఎస్ జెండానే చేతి వృత్తిదారులకు అండ అని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లుట్ల వీరయ్య అన్నారు. మండల కేంద్రంలో స్థానిక ఎంపీటీసీ కడియం స్వప్నా వెంకట్‌రెడ్డి ప్రచారంలో భాగంగా బుధవారం రజక సంఘం నాయకులను కలవగా బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ రజక కులవృత్తుల వారికి 250యూనిట్ల కరెంట్‌ను ఉచితంగా ఇవ్వడంతో పాటు బీసీ రుణాలు ఎక్కువగా కేటాయించినందుకు కృతజ్ఞతగా మండల రజక సంఘం ఎమ్మెల్యే సైదిరెడ్డికి మద్దతు తెలిపినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

● కోదాడ డీఎస్పీ ప్రకాశ్ జాదవ్

చింతలపాలెం, నవంబర్ 22 : ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోదాడ డీఎస్పీ ప్రకాశ్ జాదవ్ కోరారు. మండలంలోని కిష్టాపురం, పీక్లానాయక్ తండా గ్రామస్తులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించి స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్క రూ ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఎలాంటి గొడవలు సృష్టించినా నిబంధనలు ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కోదాడ రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ సైదిరెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | మార్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638